# మూ... పాములు–ఒక బొమ్మ!

## *గంటి రమాదేవి

కోనసీమలో ఈ మధ్యకాలంలో అటువంటి పెళ్ళి ఎక్కడా చూడలేదు అక్కడి వాళ్ళు.

రామగోపాలంగారి అమ్మాయి సరస్వతి పెళ్ళి. పచ్చటి కొబ్బరి ఆకు పందిళ్ళు. పందిళ్ళకు వేళ్ళాడుతూ రంగురంగుల బుట్టదీపాలు. గోడలకు సున్నాలు, అరుగులకు ఓడికలు.

గూడు ఎడ్లబండి మీద మగపెళ్ళివారు తరలివచ్చారు. పెద్ద ముత్తయిదువుల నగరుబొట్లు, యువతుల సింగార్ కుంకాలు, పిల్లల తిలకాలు, కాటుకలూ, రెండు జడలూ, పరికిణీలు; పావడాలు, పట్టుచీరెలు, వెండికడియాలు, ఘల్లు గజ్జెలు— ఖద్దరు పంచెలు, లాల్చీలు, పెంట్లూస్‌లూ, అరుదుగా నెక్‌టైలు—

పుష్పకలాటి పందిరిలో ఎంతమంది వచ్చినా ఇరుకన్న మాటే లేదు—

అల్లారివారు అరటిగెలలు, ఆకులు పంపారు. అమృతపాణి, చక్రకేళీ, బొంత అరటి— ఉగ్రాణ ప్రాంగణమంతా నిండిపోయింది.

బత్తులవారి కిరాణా సామానుతో మూల వారి ఇనప్పెట్టెల్లాటి పెంకుటిళ్ళు నిండిపోయాయి.

గూడెంనుంచి ప్రోటేవు వెంకట్రావు బళ్ళ కొద్దీ వంట చెరుకు పంపాడు.

తాటికాయల్లాంటి మినపసున్ని వుండలు, నెయ్యిపట్టని పంచదార బూంది, లడ్డూలు, మెత్తగా జారిపోయే పట్టెడు పట్టెడు బెల్లంబూరెలు, బనారస్ కాజాలు, బాదుషాలు నిరంతరంగా ఒకపక్క వండుతూంటే, అన్నం గుండిగలు, కూరలు పప్పులు, దప్పళాలు ఇంకో ప్రక్క.

రామగోపాలం గారి వునికి అటు వంటిది ఆ వూర్లో.

వియ్యంకుడు 'విశ్వనాథ పెద్దబ్బాయి' అన్నీ విధాల రామగోపాలానికి తగినవాడు.

ఆ పెళ్ళిలో నవ్వులేగాని అలకలు, ఆగడాలు, చీకాకులు, కేకలు లేవు.

కొబ్బరితోటలో పెసర చేనులాటి రామగోపాలం గారింట్లో ముద్ద మందారంలా విరిసింది సరస్వతి.

పాలలాటి తెల్లటి గ్లాస్కో పంచెలో వరుడు వెంకటేశ్వర ప్రసాద్ వెలిగిపోతున్నాడు. పిల్లవానికి రూపురేఖలున్నాయి. సంవత్సరానికి మూడు పంటలు పండే భూములున్నాయి. పొలిమేరల్లో మామిడి, నిమ్మ, బత్తాయి, జీడి పండ్ల తోటలున్నాయి. చుట్టూ కొల్లారపు మిద్దెలున్నాయి. అని కళ్యాణాల కనకయ్య చెబితే రామగోపాలం చూసివచ్చాడు.

**నాగయ్య, బంధువుల లీడర్ దగ్గరకు వెళ్ళి తన పథకం చెప్పాడు. అదేరోజు చిన్న పార్టీ జరిగింది. నిర్ణయాలు తీసుకున్నారు. కొండయ్యను పిలిచారు. వాళ్ళు చెప్పారు. 'షాక్' తిన్న మనిషిలా అయ్యాడు కొండయ్య.**

కనకయ్య చెప్పిన దానికన్నా ఎక్కువే వున్నాయి. ట్రాక్టర్లున్నాయి— నాగళ్ళున్నాయి— జవుంది— కారుంది.

ప్రసాద్ వంకీల పల్లకీలోంచి దిగడంతోటే ఆడపెళ్ళి వారిలో కలకలం బయలుదేరింది. విడిదింటివైపు రామగోపాలం, గాయత్రీదేవి భయపడుతూ వెళ్ళారు. వరుడికి నలుగుబెట్టి స్నానం చేయించాలి! ఈ సంప్రదాయానికి వప్పుకుంటాడా? ప్రసాద్ ఉత్సాహంగా సరేనన్నాడు, అడగగానే—

నలుగురు ముత్తయిదువులు వంటికి నలుగు పెట్టారు—

ప్రసాద్ నమ్రత చూసిన ఆ గురువనితలకు మరిచిపోయిన పెళ్ళిపాటలు గుర్తుకు వచ్చాయి. కంఠంలో ఒక రకమైన మార్దవంతో పాడారు.

నలిగిడరారే నళినాక్షులార— కమల నాభూనకు నవమోహనాం గునకూ— నలుగుకు రారా— ఓ కృష్ణ పరమాత్మా— వేగమే రారా! ఓ వేణుగోపాలా— అంటూ తలంటయిన తర్వాత కూడా ఆ పాత పాట ధ్వని ప్రసాద్ చెవుల విడిచిపెట్టలేదు.

లేత సూర్యుని కిరణాలు వంటిని సుతారంగా మరకలు వేస్తూంటే సరస్వతి మెడలో తాళికట్టాడు ప్రసాద్.

పెళ్ళి అయిన తర్వాత కంటికి నీరు తెప్పించే హోమాలు, సన్నికల్లు సరసాలు, అంకురార్పణలు, అప్పగింతలు ఒక్కొక్కటి విడివిడిగా, యధావిధిగా జరిగాయి.

నాలుగురోజులు సన్నాయి వాయించి అలసిపోయిన బాజాల వాళ్ళు, అప్పగింతల వేళ రెచ్చిపోయినట్టుగా వాయించారు. పాతస్మృతులు నెమరేసుకుంటూ సువాసినులు పాటలు పాడారు. ఓ వేడుకకొక పాట చొప్పున పాడిన ముత్తయిదువుల గొంతులో దిగులు, దుఃఖం ప్రస్ఫుటంగా వినపడింది— అప్పగింతలు పాట పాడేటప్పుడు— సెలవిచ్చినామమ్మ— ఇక నీకు సెలవు నీ అత్తింట్ల బుద్ధి కలిగుండు— ఎవ్వరేమన్నా ఎదురాడకమ్మా— వీధిలో నిలబడి చూడబోకమ్మా— పడీపడీ మరి నీవు నవ్వబోకమ్మా— పతినిగాదని పూలు పెట్టబోకమ్మా— పెద్దవారి మనసెరిగి నడుచుకోవమ్మా— అని పాడారు.

పాలతో, కుంకుమతో చేతులు కడిగి, ఆ చేతులు విడవకుండా, గుడ్లనీరు చెంపల మీద కరుగుతూ వుండగా శబ్దంలేని ఆ పందిరిలో వాళ్ళు పాడిన పాట భారంగా ఆ పందిరంతా తిరిగింది.

"మా పిల్ల ఎరుగదు ఏమియు— మీ పిల్లతో ఓ పిల్లగా చూడమ్మా— ఆటపాటలు తప్ప ఏమెరుగదమ్మా — మెల్లగా నేర్పుతో పని నేర్పవమ్మా— ఆకలెరుగదు అడిగి పెట్టేదాకా— తెలుసుకుని నీవె అడిగి పెట్టమ్మా— లక్ష్మివంటి కోడలు— హరి వంటి కొడుకు— మగువరో! నీ భాగ్యమేమిటమ్మా..." అని వియ్యపురాలు నుద్దేశించి పాడారు.

పెండ్లి వేడుకలు ముగిసాయి.

సరస్వతి పల్లకీ ఎక్కి వెళ్ళిపోయింది. నిశ్శబ్దంగా, శూన్యంగా పందిరి! వెలవెలబోతూ ఇల్లు—

అందులో మిగిలిపోయారు ఇద్దరు— రామగోపాలం గాయత్రీదేవి— దిగులుగా— భారంగా— ఆరిపోయిన పెట్రోమాక్స్ లైట్లు మిగిల్చిన చీకటిలా పొగతో, హీనంగా వెలుగుతున్న కాగడాల నీడలలో.

ఇద్దరూ మౌనంగా వున్నారు. వాళ్ళ గుండెలనిండా పొంగిన గోదారిలాటి దుఃఖమే—

అందులోనే ఒక తృప్తి— సరస్వతి అదృష్టవంతురాలే. ప్రసాద్ మంచివాడు—

చీకటిలో మెరుపులా అదొక్కటే వూరట కలిగించిన విషయం— వాళ్ళిద్దరికీ—

విషాదకరమైన విషయం అదీ ఒక్కటే— వాళ్ళకు జరగబోయేది తెలియదు—

* * * * *

సరస్వతి కొత్త ఇంటి వాతావరణానికి అలవాటు పడడానికి కొంతకాలం పట్టింది.

వశిష్ఠ, గౌతమీ, గోదారి వీటిలో ఒకటి అక్కడా వుంది. గోదారి ఇసుక మేటలు, ఉప్పటి నీరు, ఉరుముల వానల తర్వాత జేగురు రంగులో, దుంగముక్కలూ, తుంగ గడ్డితో ఉధృతంగా ప్రవహించే తీరూ, వరదలతో హడలెత్తించే ఉగ్రరూపం, ఇక్కడా వున్నాయి.

అమ్మా, నాన్నలు గుర్తుకు వచ్చినప్పుడు గోదారికి వచ్చేది. నల్లమేఘాలతో నాట్యం చేస్తూ కొండగట్టుల మీద కునుకులు తీస్తూ, ఇసుక మీద కులుకులు పోతూ,



మెల్లగా పాడుతూ, వెన్నెలలో నాట్యమాడుతూ, చిరుచీకట్ల రాత్రుల్లో పడుకున్న ఆదిశేషుడు మచ్చల శరీరం వూపిరితో కదిలిస్తున్నట్టు, కదిలిస్తూ గుసగుసలు చెబుతూ అలిసిపోయి, ఆగిపోతూ, గోదారి సేదతీర్చేది— పాట పాడేది— మాట్లాడేది— సరస్వతి కోసం— సరస్వతితో.

సరస్వతి, అత్తగారింటికి వచ్చి నాలుగు నెలలైంది.

తొలకరినాటి ఒక మబ్బు శకలం వచ్చి తొంగి చూసిపోయింది. మబ్బుల దొంతరుల వెనక ఓ మెరుపు— తాటాకుల మేటలో గోధుమ త్రాచులా. పెరటిలో జామిచెట్టు మీద ఓ జల్లు కురిపించింది. పారిజాతం చెట్టు పులకరించి పూలురాల్చింది.

ఎండిన గొంతువిప్పి ఎక్కడో కోయిల కూసింది. తడిసిన రెక్కలార్చుకుని ఏదో త్రోవ పట్టి ఎగిరిపోయింది.

అప్పుడు—

పొలంలో నాట్లు వేయిస్తున్న ప్రసాద్— ఆయిల్ ఇంజన్ పని చేయకపోతే విప్పి, బాగుచేసి చేతులు కడుక్కున్నాడు. సామానులు పెట్టే పాకలో చీకటి— ఫ్యూజ్ పోయింది. తెలిసిన పని. క్షణాల్లో చేసాడు.

నమ్మినవాడు, పుట్టుకతోనే తెలిసిన వాడు, కొండయ్య. కొండయ్య, ప్రసాద్ చేతికర్ర— కాలి చెప్పు— వీగుడని కాదు— రక్షించేవాడని— వంటి అంగవస్త్రం— తలకు పాగా— తలకెక్కి కూర్చునే వాడని కాదు— ఆత్మీయుడు— దగ్గరివాడు— లైటు వేసిన ప్రసాద్ కళ్ళు జిగేల్మన్నాయి. ''చిర బిర'' మండుతోంది వైరు.

''కొండా! కొండా'' అని పిలచాడాత్రంగా.

కొండయ్య వచ్చాడు. ''కాలిపోతోందిరా'' అన్నాడు కొండడు పరుగున వెళ్ళాడు. వైరు కాలుతోంది.

అందుబాటులో వున్న నీళ్ళు గుమ్మరించాడు— భగ్గున మంటలేచింది— నీరు, పామై కరిచింది— అగ్గి, రాక్షసిలా నాలుకచాచి ప్రసాద్‌ను మింగింది.

నిర్ఘాంతపోయాడు కొండయ్య.

అరిచి, అరిచి వూరిని మేల్కొలిపాడు.

సరస్వతి వులిక్కిపడి లేచింది— కల— కలలో ప్రసాద్. ప్రసాద్‌కు అన్నం పెడుతోంది. 'బువ్వతినరా నాన్న— బువ్వతినరోరయ్య— ఏరువాకొచ్చింది— ఏరువాక— వెనకనే వచ్చాయి. పొంగుతూ వచ్చాయి. ఏళ్ళు, నదులూ వెంబడే వచ్చాయి— అని పాడుతూ వుంది — కలలో.

నలుగురితో సరస్వతి పరుగున వెళ్ళింది పొలంలోకి. నీరున్న మేఘంలా సామాను గది. అందులో కాంతి మింగేసిన మెరుపులా ప్రసాద్— స్థాణువైపోయింది సరస్వతి.

అనంత ఘోషా సరితమైన మహార్ణవంలో కలిసిన

నదిలా తన అస్తిత్వాన్నే మరిచింది.

"అయ్యో! నాదే తప్పు నీరనుకుని చీకటిలో పెట్రోలు పోసేసాను. కారులో పోయాలని తెచ్చిన డబ్బాలోనుంచి"

"ఊరిజనం కన్నెర్ర జేసారు ఆ కన్నెర్రకు శలభంలా మాడిపోయేవాడే కొండయ్య.

సరస్వతి అడ్డుపడింది చేతులడ్డం పెట్టి ఆపింది.

"నాకిలా రాసివుంది వాడేం చేస్తాడు? వదిలెయ్యండి అని చెప్పింది.

ఆ మాటే ములుకులా, ఆ అక్షరాలే మరకత్తుల్లా తనకే ఎదురు తిరుగుతాయని వూహించలేదామే అప్పుడు.

కొండయ్య భయం భయంగా మాస్తూ ఏడుస్తూ గూడెం వెళ్ళిపొయ్యాడు

రామగోపాలం, గాయత్రీదేవి భోరున రోధిస్తూ వచ్చారు. శిలలా మారిన సరస్వతిని మాసి ఘొల్లుమన్నారు. కంటనీరులేని అమ్మాయిని మాసి ఆశ్చర్యపోయింది గాయత్రీదేవి.

"నువ్వేనా అమ్మా ఆ చిన్నారివి బేలగా ఏడుస్తుంటే జోలపాట పాడాను " ఏడవకు ఏడవకు వెర్రి అమ్మాయి. ఏడిస్తే నీకళ్ళు నీలాలు కారు నీలాలు కారితేనే మాడలేను పాలైనా కారవే నీ బంగారు కండ్ల" అని.

అందుకేనా అమ్మాయి నీకంట చుక్కలేదు!" అనుకుంది. రామగోపాలం సరస్వతిని ఇంటికి తీసుకుపోతానన్నాడు. నిస్సహాయులుగా మిగిలిపోయిన అత్తమా, మామమా వదిలి రాలేను అంది సరస్వతి.

ఆమె మరొక్కసారి విధి వంచితురాలైంది వారే ఆమెను విడిచిపెట్టిపోయారు

* * * * *

నాగయ్యను గూడెంలో అందరూ నక్కజిత్తుల నాగయ్య అంటూంటారు. తాంబూలం ఎంగిలితో మూతి ముక్కు ఏకం చేసుకునే నాగయ్య వీకర్ సెక్షన్స్ కార్యక్రమాలు రూపొందించుకోవడం- పథకాలు అమలు లాటి పదాలు అవసరాన్ని బట్టి అలవోకగా వదుల్తూ వుంటాడు.

కొలువు వదిలేసిన కొండయ్య దిగులుగా వుండడం మాసి నవ్వుతూ అన్నాడు.

"ఏంటయిందేహె! అలా ఏడుపు ముఖం పెట్టావు? జరిగింది చెప్పాడు కొండయ్య. సున్నపు రాళ్ళకోసం వెతుకుతూ వుంటే కొహినూర్ వజ్రం దొరికినట్లనిపించింది నాగయ్యకు.

మూడుపంటలు పండే బంగారు భూములు! ఊరిపొలిమేర పండ్లతోటలు!! కొల్లారపు మిద్దెలు!!! ఇంకా లోకం తెలియని ఆడపిల్ల

"భూస్వామ్యం నశించాలి! బూర్జువాలు బుగ్గికావాలి!" అని అరిచాడు నాగయ్య. అతని మెదడులో క్రూరమైన ఆలోచన ఒకటి బుసకొట్టింది.

నాగయ్యకు తెలియదు విశ్వనాథం పెద్దబ్బాయి తాలూకు బంధువులు అప్పుడే రంగంలోకి దిగారని. ఆ వంశం నిర్వశం అయినదని, సరస్వతికి సంతానం లేకపోవడంవల్ల, ఆస్తంతా దాయాదుల కివ్వాలని, కోర్టులో వెయ్యబోతున్నారు.

న్యాయవాదులతో సంప్రదింపులు వంకర నవ్వులు హామీలు పార్టీలు ఒకపక్క జరిగిపోతున్నాయి.

ప్రగాళికలు, పార్టీలు,కరపత్రాలు; ఊరేగింపు విశ్వనాథ పెద్దబ్బాయి భూముల్లో పనిచేసే కర్షకులకు ఉద్బోధలు నాగయ్య నాయకత్వంలో మరోపక్క.

"మా పాపాయి కన్నులు కలువరేకుల్లా, మా పాపాయి కురులేమో పట్టుకుచ్చులూ, దంతాలు మంచి ముత్యాలు మా అమ్మణ్ణి చేతుల్లు, పొల్లుకాయల్లూ అన్న తల్లిపాట ఇంకా మర్చిపోని వయసు సరస్వతిది.

ఎవరో చెప్పారు బంధువుల దూరాశ... ఇంకెవరో ఆమె చెవిన వేసారు నాగయ్య పేరాశ

మనిషికి వందచొప్పున వసూలు చేసాడు నాగయ్య 'వర్గపోరాటాని'కంటూ అదేరోజు పట్నంలో ప్లాటు బేరం ఖరారు చేసుకున్నాడు. కోర్టు ఖర్చులకు విశ్వనాథ పెద్దబ్బాయి బంధువులు చందాలు వేసుకున్నారు.

సరస్వతి ఇవన్నీ విని నిర్లిప్తంగా వుంది. మనిషితినే తిండి ఎంత? కట్టే బట్ట ఎంత? ఏమైనా కాని అనుకుంది. కొన్నాళ్ళకు బంధువులకు తెలిసిపోయింది నాగయ్య గురించి. నాగయ్యకూ తెలిసింది బంధువుల సంగతి.

కారాలు, మిరియాలు నూరుకున్నారు వీకర్ సెక్షన్ మీద పెద్దవాళ్ళ అక్రమాలు అన్న నాగయ్య నినాదం 'క్లిక్' అవలేదు.

సివిల్ కేసు కాబట్టి, దశాబ్దాల మాటే కాని నెలలూ, సంవత్సరాలు కాదని బంధువులకూ



మా ఆయనే

"పాపం. అతనెవరో మంచివాడు కదే... మనం రాగానే లేచి ఈ కార్నర్ సీట్లు ఇచ్చాడు"

"మరి ఇవ్వకపోతే నేను తిడతానని తెలుసుగా"

"ఆదేవిటే?"

"ఆయన మా ఆయనేలే"

—జి.లలిత (ఒంగోలు)

తెలిసింది.

అప్పుడు గుర్తుకువచ్చాడు నాగయ్యకు- కొండయ్య ఇన్నాళ్ళూ ఎందుకు తట్టలేదు?

నాగయ్య, బంధువుల లీడర్ దగ్గరకు వెళ్ళి తన పథకం చెప్పాడు. అదేరోజు చిన్న పార్టీ జరిగింది. నిర్ణయాలు "తీసుకున్నారు. కొండయ్యను పిలిచారు. వాళ్ళు చెప్పారు. 'షాక్' తిన్న మనిషిలా అయ్యాడు కొండయ్య. కొండయ్యకు ఏం చెయ్యాలో మాతిపోస్తారు.

సముద్ర కెరటాలు తీరాన్ని దాటాలని నిరంతరం ప్రయత్నిస్తూ వుంటాయి- వాటికి సఫలత లభించేది ఉప్పెన వచ్చినప్పుడే. కసిగా, పిచ్చిగా, వెర్రిగా కనపడ్డ ప్రతీదాన్ని మింగేస్తుంది ఉప్పెన కెరటం...

కొండయ్య ఉప్పెన రూపం దాల్చాడు.

మండువాలో దిగాలుగా కూర్చున్న సరస్వతి అప్పటి కొండయ్యను మాసి ఆశ్చర్యపోయింది.

నీకు నా మీద మనసుంది- ఆ విషయం నాకు మా నాగయ్య చెప్పేటంత వరకు తెలియలేదు అన్నాడు హఠాత్తుగా.

ఉంజన్ అగ్ని పర్వత ముఖద్వారం దగ్గరకు అకస్మాత్తుగా వెళితే వుండే భావం కనిపించింది సరస్వతిలో.

కొండయ్య ఏమిటిది? అంది ఆవేశంగా.

అవును లేకపోతే నీ మొగుణ్ణి చంపిన నన్ను ఎందుకు కాపాడావు?

సరస్వతి కొండయ్య దగ్గరగా వచ్చింది.

"కొండయ్యా! పెళ్ళయేంత వరకు నువ్వెవరో నాకు తెలియదు - పుట్టెడు దుఃఖంలో వున్న నన్ను ఇలా వేధించడం నీకు న్యాయం కాదు—"

కొండయ్య మనసు కరగలేదు. ఇంద్రధనస్సు ఓ చివర వున్నాడు తను. జాగ్రత్తగా ప్రయాణించి ఇంకోచివరకు చేరుకుంటే బంగారం లాటి సరస్వతి.

ఇంత చక్కటి అవకాశం కల్పించినందుకు నాగయ్యకు, బంధువులకూ కృతజ్ఞతలు చెప్పుకున్నాడు. అప్పుడే వాళ్ళు ఔదార్యాన్ని చూపించారు. డబ్బు మంచి బట్టలు సొంపిలుగా వచ్చిపడ్డాయి కొండయ్య వళ్ళో.






వేడి

"నేనూ నా బాయ్ ఫ్రెండ్ ఫర్ల్టాస్ రాజ్ హోటల్ రూంలోంచి బయటకు రాలేదు తెలుసా? ఏయ్! మరీ అంత అనుమానంగా మాడకండి మండిపోతున్న ఎండలా? మరి బయటంతా ఒకటే వేడిగా వుందామె. అందుకనే సుమా...!" అంటూ ఒహాటే గిగిలింగ్స్ 'కామసూత్ర' అమ్మడు పూజాబేడి!

రూంలో ఇంకెరత 'వేడి'గా వుందో పూజా పాపకే!

సాగరిక



### లేట్

"మోహన్... మన పెళ్ళికి మీవాళ్ళు ఒప్పుకోరేమో... ఎక్కడికైనా లేచిపోదామా?"

"సారీ సుజా చాలా లేట్ చేశావ్"

"లేటా? అంటే?"

"నిన్ననే మరో అమ్మాయిని పెళ్ళి చేసుకున్నా"

"హా?"

పట్నం శేషంశెట్టి (నంద్యాల)

చిన్న అలికిడికి పులిక్కిపడింది సరస్వతి. ఒక యాంగిల్‌లో ఫోటోగ్రాఫర్ క్లిక్ మనిపించాడు, వాళ్ళిద్దరినీ దగ్గరగా.

వెనుక ఎవరో నలుగురు అపరిచితులు. ఆశ్చర్యంగా చూసింది సరస్వతి.

నలుగురు పెద్దమనుషులు— నవ్వుతూ దగ్గరకు వచ్చారు.

"చూడమ్మా! నువ్వు మమ్మల్నెప్పుడూ చూడలేదు. మీ మామగారు మా అన్నగారి వరస! ఇక ఆ దురదృష్టవంతుడు ప్రసాద్ కొడుకులాంటి వాడు— ఇద్దరూ పోయారు బంధువులుగా చెబుతున్నాం. ఈ కొండయ్యతో ఇలా చాటుమాటు వ్యవహారం మానెయ్యి. మాకు తెలిసింది మొగుడు పోయినప్పుడే వీడి వంటి మీద చెయ్యి వెయ్యనివ్వలేదని మనలో మారు మనువులేదు— అయినా కాలం మారుతోంది— పెళ్ళి చేసుకుంటానంటే మా కేసులు ఎత్తేస్తాం— నీ సుఖం కన్నా ఎక్కువా. ఈ వెధవ ఆస్తులు?..." సన్నాయి నొక్కులు నొక్కుతూ అన్నాడు వాళ్ళలో ఒకడు.

సరస్వతి ఈ హఠా త్పరిణామానికి ఆశ్చర్యపోయింది. క్రుంగిపోయింది. పద్మవ్యూహంలో నిరాయుధురాలిగా నిలబడ్డట్టు అనిపించింది.

"ఛీ...ఛీ..." అని లోపలికి వెళ్ళిపోయింది.

వచ్చిన వాళ్ళు వంకరగా నవ్వుకున్నారు. తలలు పంకించారు. వెళ్ళిపోయారు. వాళ్ళ పథకంలో మొదటి అంకం విజయవంతమైంది.

"సెన్సేషన్స్‌ని స్పెషలైజ్" చేసే ఓ దినపత్రిక మొదటి పేజీలు, కొండయ్య సరస్వతుల ఫోటో ప్రచురించింది. రుచులు రుచులుగా వర్ణిస్తూ ఓ కథ "కొండయ్యకూ, సరస్వతికి పెళ్ళికాకముందే అది వుండేది. పెళ్ళయిన తర్వాత అది ప్రసాద్ కంటపడింది. ఇద్దరూ పథకం ప్రకారం అతని అడ్డుతొలగించుకున్నారు. జనం కొండయ్యను కొట్టబోతే సరస్వతి వారించింది" మర్నాడు ప్రత్యక్ష సాక్షులతో ఇంటర్వ్యూలు"

నాగయ్య, బంధువులు, పత్రికా విలేకరికి పత్రికకీ బాగా ముట్టచెప్పినట్టున్నారు.

నాగయ్య తన పంథాలో వెళ్ళాడు. సరస్వతి పెళ్ళి ఫోటోలు ఎలా సంపాదించాడో తెలియదు. అవి పత్రికలో వచ్చాయి.

గుక్కెడు గంజిలేక మలమల మాడిపోతున్న లక్షలాది మంది వుండగా, లక్షలు గుమ్మరించిచేసిన పెళ్ళి ఇటువంటి పెట్టుబడిదారి విధానం నశించాలి ఇలా సాగిపోయింది అతని డైరేడ్!

పత్రికలో వార్త గుప్పుమంది. ఆదరబాదరగా వచ్చారు రామగోపాలం, గాయత్రీదేవి.

"నీకిదేం పోయ్యేకాలమే 'ఎంతకి తెగించావే" అంది తల్లి. సరస్వతి గుండెలో వరం పుటుక్కున తెగింది.

"మనది సాంప్రదాయమైన కుటుంబం. ఇన్నాళ్ళకు నా పేరు బజార్న పడింది" అన్నాడు తండ్రి.

ఊపిరి ఆగిపోయింది సరస్వతిలో కొన్ని క్షణాంపాటు. వాళ్ళు వచ్చినంత వేగంగా వెళ్ళిపోయారు.

"చాడీలు ఎంత బావుంటాయో ఇప్పుడు తెలిసిందమ్మా కొండయ్య నాకు పెళ్ళి కాకముందే తెలుసా ఇది కూడా ఆలోచించలేదా" అమ్మా నువ్వేనా నన్ను నిందించింది నా సరస్వతి కళ్ళు తమ్మి పువ్వులనీ, ఆ పూలలో కమ్మని తేనె అని, కళ్ళలో కన్నీటి జల్లు నీ మనసే కరుగుతుందని పాటలు పాడావే! గుక్కపట్టి ఏడుస్తుంటే. నా తల్లి గుక్కపట్టింది— వెక్కుటద్దాలలో పందె చెదిరింది— వల్లని గారి నా పాపను నెరదీర్ఘమని — గాలిని వేడుకున్నావే— అది నువ్వేనా" అనుకుంది సరస్వతి.

సరస్వతి ఇల్లుదాటి బయటకు రావడంలేదు. కొండయ్య సరస్వతుల గాధలు, పోస్టర్ల రూపంలో దర్శనం ఇచ్చాయి. నాగయ్య బంధువులు ఖర్చుకు వెనకాడడంలేదు.

గనిలో బంగారం వుందని తెలిసినప్పుడు గునపం కొనడం ఖర్చవుతుందని ఎలా అనుకుంటారు?

కొండయ్య పూలరంగడిలా వున్నాడు. వాడి అవసరాలు అనుకున్న దానికన్నా ఎక్కువే తీరుతున్నాయి.

నాగయ్య ఆఖరి పాసుపతాస్త్రం వుపయోగించదలచుకున్నాడు.

"ఒరే ఆ ప్రసాద్ నీకేం చేసాడు? నువ్వు నమ్మిన బంటులా సేవచేస్తే, నీకు జీతం రాళ్ళేదా ఇచ్చాడు— నీ పనికి, జీతానికి చెల్లు. ఇక ఋణాలు గుణాలు అని పెట్టుకోకు— ఊ— అలా చెయ్యి— అన్నాడు—" అలా చేస్తే అది కుక్కలా "కుయ్ — కుయ్ మంటుంది—" అని ప్రోత్సాహించాడు.

కొండయ్య సాయంత్రం అయ్యేటంతవరకు వేచివున్నాడు. ఎప్పుడూ తాగని విదేశీ మద్యం తాగి మంచి హుషారుమీదున్నాడు. సరస్వతి నన్ను ప్రేమిస్తోంది లేకపోతే ఎందుకు రక్షిస్తుంది"

చీకటిలో కొల్లారవు మిద్దె. కనుపించని దాని గుండెలో,ఆత్మీయులైన విశ్వనాథ పెద్దబ్బాయి, అతని భార్య జ్ఞాపకాలు వుండే వుండవచ్చు. ప్రసాద్ మంచితనం చూసింది అది. అలాటి అర్థాంతరపు చావు మరీ క్రుంగదీసి వుండవచ్చు.

తూలుతున్న కొండయ్యను చూసి వణికింది భయంతో, అరిచింది—

"సరస్వతీ— సరస్వతీ —" జాగ్రత్త వాడొస్తున్నాడు.

పేపర్లలో వచ్చే వార్తలు చదివి, కుమిలి పోతూ విచిత్రకరువైన సరస్వతి కొరడాతో కొట్టినట్టు పులిక్కిపడింది... ఎంత కడిగినా మాయని మచ్చ" ఏర్పడిపోయింది

గుమ్మంలో భూతంలా, కొండయ్య.

పచ్చిపాలలాటి సరస్వతి. ఉప్పులా కొండయ్య.

నిర్మలంగా వుండే ఆ కొండయ్య ఇలా ఎలా అయ్యాడు? ఛీ!!

శరీరంలో రక్తం తోడేసినట్టు నీరసం!

నెమ్మదిగా లేచింది సరస్వతి.

అప్పుడామెకు గుర్తేలేదు— మాన రక్షణ కోసం చితోడ్‌రాణి అగ్నిప్రవేశం— ఆ వెనుకా అగ్నిలో పురుగుల్లా పేలుతూ మిగిలిన అంతఃపురకాంతలు.

దిగ్గున లేచిందామె. పెరట్లోకి వెళ్ళింది.

మనలో మారు మనువులేదు— అయినా "ఎప్పుడూ చూడని బంధువు హితబోధ— "


సరస్వతికి పెళ్ళికాకముందే అది వుండేది— పత్రిక కేప్షన్.

నీకిదేం పొయ్యేకాలమే తల్లి శాపనార్థం.

నా పేరు బజార్న పడింది. తండ్రి ఆక్రోశం.

దిగుడు బావి ప్రేమతో ఆహ్వానిస్తోంది.

పడగవిప్పిన పాములు వెంటాడుతున్నాయి— చలి చీమ ప్రాణభయంతో పారిపోతోంది— పాముల ముందు దాని ప్రాణమెంత? పరుగెంత? విలువెంత? అసంఖ్యాకమైన చలిచీమల చేతిలో దుష్ట సర్పం చస్తుంది... చలి చీమల సంఘటిత శక్తి అది— మరిపాములు సంఘటితమైతే— ఒక చీమ— ఒకే ఒక్కచీమ గతేమిటి? *




టిట్ బిట్



మనం దగ్గే దగ్గు గమనవేగం గంటకు 245మైళ్ళు (245MPH

—నవీన్